# పుస్తక సమీక్ష

పుస్తకాలను మించిన ఉత్తమ స్నేహితులు లేరు

## పల్లెటూరి ముచ్చట్లు




**జీవితమే** కథలకు పుట్టిల్లు. కానీ, కథ చదివినంక ఇట్ల జరుగుతుందా అని సందేహం రావడమే విచిత్రం. అనేక సందర్భాల్లో, అనేక జీవితాల్లోని ఘటనల ప్రేరణతో కథ పుడుతుంది. కాల ప్రభావం, మానవ సంబంధాలు, సామాజిక పరిస్థితులు జీవితాన్ని ఎట్ల నడిపిస్తాయో చెప్పే ప్రయత్నంలో రచయిత అనేక ప్రయోగాలు చేస్తాడు. కాబట్టి జీవితం సాధారణమే అయినా కథ మాత్రం అసాధారణంగా ఉంటుంది. అందుకే అవి అమితంగా పాఠకుల్ని ఆకట్టుకుంటాయి. డాక్టర్ ఉదారి నారాయణ రాసిన 'యాపచెట్టు' కథా సంకలనంలోని ఊరు మీది ముచ్చట్లు చదువుతుంటే 'మనకూ ఇలా జరిగిందే! మనమూ ఇలా అనుకున్నామే' అనిపిస్తుంది. కథ రాయడం కోసం ప్రసవ వేదనపడే కథకులు యాపచెట్టును చదవాలి. ఇందులోని కథలన్నీ ఊళ్లలో వినిపించేవే. కనిపించేవే. ఈ కథల్లోని భాష ఆదిలాబాద్ పల్లె భాష. ఈ కథలన్నిటిలో సామాన్యుల ఆలోచనా స్థాయికి తగిన సంభాషణలు ఉన్నాయి. రాజకీయాలు, పార్టీలు, ప్రభుత్వ పథకాలు, జనం సమస్యలు, వ్యవసాయం, సామాజిక జీవితంలో ఉండే ముచ్చట్లెన్నో కథలుగా మలిచాడు రచయిత. మధ్య తరగతి జీవితాన్ని ఎక్కువగా ఇష్టపడే తెలుగు రచయితలకు భిన్నంగా గ్రామీణ నేపథ్యంతోనే కథలు రాసిన ఉదారి నారాయణ అభినందనీయుడు.

**యాపచెట్టు కాడ**
**(ఆదిలాబాద్ గ్రామీణ కథలు)**

**రచన:** డాక్టర్ ఉదారి నారాయణ
**పేజీలు:** 96; **ధర:** రూ.100
**ప్రతులకు:** పాలపిట్ట బుక్స్
**ఫోన్:** 98487 87284

### బుక్ షెల్ఫ్

**సాహితీ విపంచి - 6**

**ప్రధాన సంపాదకులు:** దండనాయకుల వామన్ రావు
**పేజీలు:** 150;
**ధర:** రూ. అమూల్యం
**ప్రచురణ:** జిల్లా సాహితీ సంరక్షణ సమితి
**ప్రతులకు:** పాలపిట్ట బుక్స్
ఫోన్: 98487 87284



**విస్తార**

**రచన:** ఎమ్వీ రామిరెడ్డి
**పేజీలు:** 243;
ధర: రూ. 250
**ప్రచురణ:** బోధి ఫౌండేషన్
**ప్రతులకు:** నవోదయ బుక్ హౌస్
**ఫోన్:** 92474 71362




**వెలుగు పూల కోసం**

**రచన:** డా॥ ఎస్.వి. రమేష్ కుమార్
**పేజీలు:** 72;
**ధర:** రూ. 100
**ప్రచురణ:** అచ్చంగా తెలుగు
**ప్రతులకు:** 85588 99478



# ఘనం.. పీవీ వనం



## నల్లేరు తీగ

చేస్తున్న పని అలసిపోకుండా, పెద్దగా శ్రమపడకుండానే పూర్తవుతుందంటే దాన్ని 'నల్లేరు మీద నడక' అంటారు. ఈ మాట ఎందుకు పుట్టిందంటే?... ఒకప్పుడు సుఖమైన, కుదుపులు లేని ప్రయాణం కోసం బండి చక్రాల ముందు నల్లేరు కాడలు చల్లేవారు. ఈ కాడలు చతురస్రాకారంలో ఉంటాయి. ఇవి బండి చక్రాల కింద నలగడం వల్ల కుదుపులు ఉండవు. అందుకే అనుకూలమైన, సౌకర్యవంతమైన పనిని నల్లేరు మీద నడక అంటారు.

నల్లేరును 'వజ్రవల్లి' అని కూడా పిలుస్తారు. ఇది విరిగిన ఎముకలను అతికిస్తుందని, ఎముకలను దృఢపరుస్తుందనీ అంటారు. అందుకే దీనిని 'అస్థిసంహారక' అని కూడా పిలుస్తారు. ఆయుర్వేద వైద్యంలో విరిగిన ఎముకలు అతుక్కోవడానికి, దగ్గు, కోరింత దగ్గు శ్లేష్మాన్ని తగ్గించడానికి వాడతారు. కేరళ ఆయుర్వేద వైద్యంలో నల్లేరు కాడ గుజ్జుతో వైద్యం చేస్తారు. రక్తాన్ని శుద్ధిచేసి, క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. మోకాళ్ల నొప్పులకూ దివ్యమైన ఔషధం. విటమిన్ డి, కెరాటినాయిడ్స్, కాల్షియం, విటమిన్ సి, సెలీనియం వంటి పోషకాలు ఇందులో ఉన్నాయి. మన చుట్టూ అనేక ఔషధ గుణాలు ఉన్న మొక్కలు ప్రకృతిలో ఉన్నాయి. కానీ, మన అజ్ఞానం వల్ల వాటి విలువను తెలుసుకోలేక పోతున్నాం. ప్రతి చిన్న అనారోగ్య సమస్యకు కార్పొరేట్ హాస్పిటల్‌కి పరుగెత్తే బదులు ప్రకృతి ప్రసాదించిన వరం లాంటి మొక్కలు అనేకం ఉన్నాయి. వాటిలో నల్లేరు ఒకటి.

నల్లేరు తీగజాతి మొక్క. ఇది నులి తీగల సహాయంతో ఆధారానికి ఎగబాకుతుంది. తెలుగు రాష్ర్టాల్లో సులువుగా పెరుగుతుంది. మన దేశంతోపాటు ఆగ్నేయాసియా దేశాలన్నిటిలోనూ నల్లేరు కనిపిస్తుంది. కాండం చతురస్ర ఆకారంలో, అనేక కణుపులు కలిగి పొడవుగా పెరుగుతుంది. అందువల్ల తీగలా కనిపిస్తుంది. కాయలు బఠాణీ గింజల్లా పచ్చగా కాసి, ఎర్రగా పండుతాయి. గ్రామీణులు ఈ మొక్కతో పచ్చడి, కూరలు చేసుకుంటారు. ఎండబెట్టి, పొడిచేసి, కూరల్లో కూడా వేస్తారు. నల్లేరు మొక్కకు చావు లేదు. గాలినే ఆహారంగా తీసుకుని పెరుగుతుంది.

■ **ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, పీవీ కూతురు**

**అది ఎవరు?**

(...13వ పేజీ తరువాయి)

**సమాధానం:**

'సంవత్సరంలో ఏ నెలలో 28 రోజులు ఉంటాయి?' అని సైకో ప్రశ్న అడిగాడు. దీనికి అందరూ ఫిబ్రవరి అంటూ ఠక్కున ఆన్సర్ చెప్పారు. అయితే, అది తప్పు. 'సంవత్సరంలో ఏ నెలలో 28 రోజులు మాత్రమే ఉంటాయి?' అన్న ప్రశ్నకు ఫిబ్రవరి అనేది కరెక్ట్ ఆన్సర్‌గా చెప్పొచ్చు. ఇక్కడ సైకో ట్రిక్కీగా.. 'సంవత్సరంలో ఏ నెలలో 28 రోజులు ఉంటాయి?' అని ప్రశ్నించాడు. అంటే సంవత్సరంలో అన్ని నెలల్లోనూ 28 రోజులు ఉంటాయి. అంటే జనవరిలో ఉండే 31 రోజుల్లో 28 రోజులు అనేవి ఉండనే ఉంటాయి. ఫిబ్రవరి, మార్చి అలా డిసెంబర్ వరకూ 28 రోజులు ప్రతీ నెలలో ఉంటాయి. కొన్ని నెలల్లో 28 రోజుల కంటే ఎక్కువ ఉంటాయి. అయితే, సైకో.. 28 రోజులు ఏ నెలలో ఉంటాయని మాత్రమే అడిగాడు కాబట్టి.. రుద్ర.. టీవీ బ్రేకింగ్ న్యూస్‌లో 'అన్ని నెలల్లో' అని స్క్రోలింగ్ వేయించాడు. దీంతో సైకో కరెక్ట్ ఆన్సర్ అని చెప్పాడు. కాగా, సైకో రెండో క్వశ్చన్ కోసం రుద్ర ఎదురుచూస్తుండగా, పిల్లల తల్లిదండ్రులు స్టేషన్‌కు ఇన్ని రోజుల తర్వాత రావడమేంటని రామస్వామి ఆరాతీయడం మొదలుపెట్టాడు.